21 నుంచి బ్యాడ్మింటన్ పోటీలు

మలక్‌పేట, జనవరి 18: 'దిల్ సుఖ్‌నగర్ షటిల్ ప్లేయర్ అసోసియేషన్' ఆధ్వర్యంలో ఎస్‌బీహెచ్ కాలనీలోని దిల్‌సుఖ్‌నగర్ షటిల్ కోర్టులో ఈ నెల 21 నుంచి 25 వరకు 19వ ఇన్విటేషనల్ రిపబ్లిక్ డే బ్యాడ్మింటన్ టోర్నమెంట్ పోటీలను నిర్వహించనున్నట్లు అసోసియేషన్ చైర్మన్ సామ ప్రభాకర్‌రెడ్డి, టోర్నమెంట్ కన్వీనర్ కరెడ్ల శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. 19, 35, 50 ఏండ్ల వయస్సుల వారికి మూడు విభాగాలుగా ఈ పోటీలు నిర్వహించనున్నామని తెలిపారు. ఈ టోర్నమెంట్ పోటీల్లో జంట నగరాల్లోని క్రీడాకారులు ఎవరైనా పాల్గొనవచ్చునని, విజేతలకు ప్రథమ బహుమతిగా రూ.10 వేలు, ద్వితీయ బహుమతిగా రూ.8 వేలు, తృతీయ బహుమతిగా రూ.6 వేలు, మూడు విభాగాల్లో బెస్ట్ ప్లేయర్ అవార్డు కింద ముగ్గురికి రూ.3 వేల చొప్పున నగదు బహుమతులను అందజేయనున్నట్లు వారు తెలిపారు. ఈ పోటీలు ఉదయం 5.30 గంటల నుంచి 9.00 గంటల వరకు జరుగనున్నాయని, టోర్నమెంట్‌లో పాల్గొనే వారు ఈ నెల 19 సాయంత్రం ఐదు గంటల లోపు వారి పేర్లను రిజిష్ట్రేషన్ చేయించుకోవాలని, అందుకు విజయ్ నంబర్ 9866331280ను సంప్రదించాలని సూచించారు. ఈ నెల 25న బహుమతుల ప్రదానం చేయనున్నట్లు వారు వెల్లడించారు.

గురుకుల అడ్మిషన్లు వినియోగించుకోవాలి

■ ఎల్బీ నగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

హయత్‌నగర్/వనస్థలిపురం, జనవరి 18: తెలంగాణ మైనార్టీ గురుకుల పాఠశాల, కళాశాల అడ్మిషన్లకు 2024-25 విద్యా సంవత్సరానికి అర్హులైన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి సూచించారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 5,6,7,8 తరగతులు, జూనియర్ ఇంటర్‌లో బ్యాక్‌లాగ్ ఖాళీల అడ్మిషన్ల కోసం హయత్‌నగర్ మైనార్టీ గురుకులాల ప్రిన్సిపాల్స్ దేవిరెడ్డి జ్యోతిరెడ్డి, పత్తిపాక నిర్మలతో కలిసి ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ గురుకులాల ఉపాధ్యాయులు నర్సింహులు, శ్రీకాంత్‌రెడ్డి, ప్రశాంతి పాల్గొన్నారు.

మైనార్టీ గురుకుల అడ్మిషన్లకు కరపత్రం ఆవిష్కరిస్తున్న ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

26 వరకు దరఖాస్తులు చేసుకోవాలి..

హస్తినాపురం నందనవనంలో ఏర్పాటు చేసిన తెలంగాణ మైనార్టీ గురుకుల జూనియర్ కళాశాలలో చేరేందుకు విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రాంతీయ అధికారి జానీ మియా, ప్రిన్సిపాల్ సురేందర్‌రెడ్డి కోరారు. గురువారం కళాశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. చాంద్రాయణగుట్ట బాలుర కళాశాలను ఇక్కడ ఏర్పాటు చేశామన్నారు. ప్రత్యేకంగా మైనార్టీ వర్గాలకు చెందిన విద్యార్థులు ప్రస్తుతం 10వ తరగతి చదువుతున్నవారు నేరుగా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఆన్‌లైన్‌లో కూడా అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ నెల 18 నుంచి దరఖాస్తులు ప్రారంభమయ్యాయని 26వ తేదీ వరకు చేసుకోవచ్చన్నారు. హైదరాబాద్ జిల్లాలో 21 బాలుర, 19 బాలికల కళాశాలలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 4 ఒకేషనల్ కళాశాలలు ఉన్నాయన్నారు. ప్రభుత్వం అన్ని సౌకర్యాలతో ఉచితంగా విద్యను అందిస్తుందని పేర్కొన్నారు.

ఎన్టీఆర్‌కు ఘన నివాళి

ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా లింగోజిగూడ డివిజన్‌లోని సాయినగర్ కాలనీ నందు దివంగత మాజీ సీఎం ఎన్టీఆర్ చిత్రపటానికి ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి గురువారం పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ గుప్తా, లింగోజిగూడ డివిజన్ మాజీ కార్పొరేటర్ శ్రీనివాసరావు, కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవాలయం మాజీ చైర్మన్ ఈశ్వరమ్మ యాదవ్, వెంకటేశ్వర్లు, అనంతుల రాజిరెడ్డి, వరప్రసాద్‌రెడ్డి, భిక్షపతి, మధు సాగర్, శ్రీనివాస్, తిలక్, భాస్కర్, ఇంద్రజ, లక్ష్మీప్రసన్న, సత్యనారాయణ, సరళ, అభిమానులు తదితరులు పాల్గొన్నారు. – హయత్‌నగర్, జనవరి 18

చెరువులు కబ్జా చేస్తే చర్యలు తప్పవు

బడంగ్‌పేట, జనవరి18: సుద్దమోని కుంటపై కబ్జాదారుల కన్ను పడిందని ఇటీవల 'నమస్తే తెలంగాణ' దిన పత్రికలో వచ్చిన కథనానికి స్పందించిన ఆర్డీవో సూరజ్ కుమార్, మహేశ్వరం డీసీపీ సునీతా రెడ్డి, తహసీల్దార్ మాధవి రెడ్డి, కమిషనర్ సుమన్ రావు , ఇరిగేషన్ డీఈ తదితరులు బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మల్లాపూర్ రెవెన్యూ పరిధిలో ఉన్న సుద్దమోని కుంటను గురువారం సందర్శించారు. చెరువు ఎంత వరకు కబ్జా అయిందో సర్వే చేసి రిపోర్టు ఇవ్వాలని ఆర్డీవో అధికారులను ఆదేశించారు. చెరువులో మట్టి పోసిన వారిపై ఎందుకు చర్యలు తీసుకోలేదని అధికారులను ప్రశ్నించారు. చెరువులో పోసిన మట్టిని తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అక్రమణదారులు ఎవరైనా సరే కఠిన చర్యలు తీసుకోవాలని, చెరువును సర్వే చేసి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. చెరువులో మట్టి పోసిన వారిపై కేసులు నమోదు చేశారు. చెరువులో నిర్మాణాలు చేపడితే వెంట నే తొలగించాలని పేర్కొన్నారు. అనంతరం జల్‌పల్లి చెరువును సందర్శించి కబ్జాలను తొలగించాలని అధికారులను ఆదేశించారు. ప్రభు త్వ భూములను, చెరువులను కబ్జా చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులకు ఇబ్బంది కలుగకుండా పోలీస్ పోర్సు ఇస్తామని డీసీపీ సునీతా రెడ్డి తెలిపారు. చెరువులోని మట్టిని, నిర్మాణాలను తొలగించడానికి అధికారులు సన్నద్ధం అవుతున్నారు.

సుద్దమోనికుంట చెరువును పరిశీలిస్తున్న ఆర్డీవో సూరజ్‌కుమార్, డీసీపీ సునీతారెడ్డి

ఆసరా గుర్తింపు కార్డులు పొందాలి

జీహెచ్‌ఎంసీ వయోవృద్ధుల కోసం ప్రవేశపెట్టిన ఆసరా గుర్తింపు కార్డు దరఖాస్తు ఫారాలను గురువారం సైదాబాద్ డివిజన్ పరిధిలోని రెవెన్యూ బోర్డు కాలనీలో సీనియర్ సిటిజన్లకు కార్పొరేటర్ కొత్తకాపు అరుణ అందజేశారు. వివిధ కాలనీల్లో ఉన్న సీనియర్ సిటిజన్లు అందరూ ఆసరా గుర్తింపు కార్డులను పొందాలని, దరఖాస్తు ఫారాలను అందే విధంగా చూడాలని జీహెచ్‌ఎంసీ సిబ్బందికి అదేశించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ మలక్‌పేట సర్కిల్ యూసీడీ విభాగం సిబ్బంది నర్సింహ, కాలనీవాసులు శ్రీధర్ రెడ్డి, వరప్రసాద్, ప్రణీత్, వనజ, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. – సైదాబాద్, జనవరి 18

పాత మలక్‌పేట డివిజన్‌లో దోమల నివారణకు ఫాగింగ్ చేస్తున్న ఎంటమాలజీ సిబ్బంది

ఫాగింగ్‌తో దోమల నివారణ

మలక్‌పేట, జనవరి 18: మూసీ పరీవాహక ప్రాంతం పొడవునా ఉన్న పాత మలక్‌పేట డివిజన్‌లో దోమల నివారణకు అధికారులు చర్యలు చేపట్టారు. డివిజన్ పరిధిలోని శంకర్‌నగర్, హౌజింగ్‌బోర్డు కాలనీ, పాపయ్య బస్తీ, వాహెద్‌నగర్, తీగలగూడ, అఫ్జల్‌నగర్, సలీంనగర్ కాలనీల్లో ఎంటమాలజీ సిబ్బంది దోమల నివారణకు ఫాగింగ్ చేశారు. అదేవిధంగా మురికినీటి గుంతల్లో లార్వా నివారణకు మందులను పిచికారీ చేశారు. కాలనీల్లో అపరిశుభ్రతకు తావులేకుండా పారిశుధ్యం చేయించారు. వారానికి మూడుసార్లు ఫాగింగ్, వారానికోసారి ఫాగింగ్, లార్వా నివారణ రసాయనాలను పిచికారీ చేయిస్తున్నట్లు డివిజన్ ఎంఐఎం అధ్యక్షుడు సైపుద్దీన్(షఫీ) తెలిపారు.

సమస్యలు పరిష్కరించాలని మంత్రికి వినతి

రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని మండల నాయకులు కలిశారు. గురువారం మాజీ జడ్పీటీసీ ఏనుగు జంగారెడ్డి ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు అందుగుల సత్యనారాయణ, మదన్‌పాల్‌రెడ్డి, శ్రీశైలం, నర్సింహ లు మంత్రిని కలిసి సన్మానించారు. అనంతరం సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు. – కందుకూరు. జనవరి 18

వైభవంగా గోదా రంగనాయకుల కల్యాణం

కొత్తపేట అష్టలక్ష్మి దేవాలయంలో గోదా రంగనాయకుల స్వామి కల్యాణం అష్టలక్ష్మి మహిళా మండలి ఆధ్వర్యంలో చెక్కభజన, కోలాటం ఆటపాటలతో గురువారం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అష్టలక్ష్మి మహిళా మండలి మాజీ అధ్యక్షురాలు వనజ, ఉపాధ్యక్షురాలు సంయుక్త, లావణ్య, సంధ్యారాణి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు. – ఆర్కేపురం, జనవరి 18

నూతన కార్యవర్గం ఎన్నిక

ఎస్. ఆర్.కె.పురం రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని గురువారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎ. సాయికుమార్, కార్యదర్శిగా శ్యాం సుందర్‌రావు ఎన్నికయ్యారు. కాలనీలోని సమస్యలను ఎప్పటికప్పుడు ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, జీహెచ్‌ఎంసీ అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారం కోసం పాటుపడుతానని, మిగత కార్యవర్గ సభ్యుల పదవీ బాధ్యతల కేటాయింపు తదుపరి సమావేశంలో ప్రకటిస్తామని సాయికుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హరీశ్, హేమాద్రి, రాజేంద్రప్రసాద్, గోపాల్‌రెడ్డి, సాంబశివరావు, శ్రీనివాసరావు, విద్యారెడ్డి పాల్గొన్నారు. – ఆర్కేపురం, జనవరి 18

సమావేశంలో మాట్లాడుతున్న ఎన్‌హెచ్‌ఆర్‌సీ సభ్యురాలు విజయభారతి

దివ్యాంగుల్లో నైపుణ్యాలను గుర్తించాలి

ఆర్కేపురం, జనవరి 18: దివ్యాంగుల్లో ప్రత్యేక నైపుణ్యాలను గుర్తించి, వారికి అన్ని రంగాల్లో సమాన అవకాశాలను కల్పించాల్సిన అవసరం ఉందని జాతీయ మానవ హక్కుల కమిషన్(ఎన్‌హెచ్‌ఆర్‌సీ) సభ్యురాలు ఎస్.విజయభారతి అన్నారు. స్వామి వివేకానంద 161వ జయంతిని పురస్కరించుకొని కొత్తపేటలోని 'మానస చిన్నారుల ఆరోగ్య వైకల్యాల అధ్యయన సంస్థ' ఆధ్వర్యంలో గురువారం సెమినార్ ఏర్పాటు చేశారు. వైకల్యం ఉన్నవారు ఏవిధంగానూ వివక్షకు గురికాకుండా చూసేందుకు ఎన్‌హెచ్‌ఆర్‌సి అనేక విధాలుగా పనిచేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకుడు మదన్‌మోహన్‌రెడ్డి, డా.శ్రీనివాసులు, మల్కా కొమరయ్య, నిర్వాహకుడు లక్ష్మి తదితరులు ఉన్నారు.



నిరసన వ్యక్తం చేస్తున్న మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ప్రతినిధులు

పార్లమెంట్‌లో వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి

ఆర్కేపురం, జనవరి 18: ఫిబ్రవరిలో నిర్వహించే పార్లమెంట్ సమావేశాల్లో ఏబీసీడీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ప్రతినిధులు డిమాండ్ చేశారు. గురువారం ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మేడిపాపయ్య నాయకత్వంలో మహనీయుల విగ్రహాల వద్ద ఏబీసీడీ వర్గీకరణ కోసం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదిగ, మాదిగ ఉపకులాల ఐక్యత కోసం 30 సంవత్సరాలుగా ఏబీసీడీ వర్గీకరణ లక్ష్యసాధన కోసం నిరంతరం పోరాటం చేస్తున్నామని, సీఎం రేవంత్ రెడ్డి చొరవ తీసుకొని అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకుపోవాలని వారు డిమాండ్ చేశారు. అదే విధంగా గత ప్రభుత్వం తీసుకొచ్చిన దళితబంధు పథకాన్ని కొనసాగించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జీడీ నర్సింహ, ఆకారపు రుక్కమ్మ, యాదయ్య, సూర్యప్రకాశ్, హరిబాబు, రామస్వామి, నరసింహ, నర్సింగ్‌రావు, జగదీశ్, ఉపేందర్, సైదులు, సంజన్న, ధనలక్ష్మి, యాదమ్మ, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు డిక్షనరీలు పంపిణీ చేస్తున్న వెంకటేశ్వర్లు గుప్త, సత్యనారాయణ గుప్త

డిక్షనరీలు పంపిణీ

కందుకూరు. జనవరి 18 : సమాజ సేవ ఎంతో గొప్పదని ప్రభుత్వ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీధర్ అన్నారు. మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షుడు కుంచకూరి వెంకటేశ్వర్లు గుప్త, ఆయన సోదరుడు సత్యనారాయణ గుప్త, వారి తండ్రి దివంగత జనార్దన్ గుప్త జ్ఞాపకార్థం విద్యార్థులకు ఉచితంగా డిక్షనరీలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రిన్సిపాల్ శ్రీధర్ మాట్లాడుతూ పేద విద్యార్థులను దాతలు ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

58, 59 జీవో బాధితులకు న్యాయం చేయాలి

కందుకూరు. జనవరి 18: గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీవో నంబరు 58, 59లో దరఖాస్తు చేసుకున్న బాధితులకు ప్రభుత్వం న్యాయం చేయాలని బీజేపీ రాష్ట్ర క్రమ శిక్షణ కమిటీ సభ్యుడు బోసుపల్లి ప్రతాప్ కోరారు. గురువారం ఆయన కందుకూరులో మాట్లాడుతూ.. గత ప్రభుత్వం భూములు, ఇండ్లు, క్రమబద్ధీకరిస్తూ విడుదల చేసిన జీవో నంబర్ 58, 59 ప్రకారం ప్రజలు దరఖాస్తు చేసుకున్నట్లు ఆయన తెలిపారు. వీటిని పరిశీలించిన అధికారులు ఎన్నికల కోడ్ వచ్చే సరికి ఎక్కడివి అక్కడే నిలిపివేశారేని తెలిపారు. తదుపరి ప్రభుత్వం వచ్చే సరికి పట్టా పత్రాలు నమోదు ఆలస్యం అయిందని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పేదలకు న్యాయం చేయాలని కోరారు.

డివిజన్ సమస్యలను పరిష్కరిస్తా..

■ కార్పొరేటర్ నవజీవన్ రెడ్డి

హయత్‌నగర్, జనవరి 18: విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం ప్రజల పాలిట శాపంగా మారిందని హయత్‌నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం ఆయన హయత్ నగర్ డివిజన్ పరిధిలోని హుడాసాయి కాలనీ, కమలానగర్ కాలనీలో మార్నింగ్ వాక్ నిర్వహించారు. ఇందులో భాగంగా స్థానికుల ద్వారా సమస్యలపై ఆరా తీశారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ విద్యుత్ అధికారులు, సిబ్బంది ప్రజా సమస్యలపై స్పందించడం లేదని, కాలనీల్లో విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను నరికి అక్కడే వేయడం వలన ప్రజలకు ఇబ్బందిగా మారుతున్నాయని అన్నారు. వీధుల్లో ఎక్కడికక్కడా చెట్ల కొమ్మలు వేయడం ద్వారా దోమలు పెరిగి, ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్నారన్నారు. డివిజన్ పరిధిలోని అన్ని కాలనీల్లో ఇలాంటి సమస్యలు ఎదురవుతున్నాయని, ఇంత జరుగుతున్నా క్షేత్రస్థాయిలో సిబ్బంది సమస్యలపై స్పందించడం లేదని ప్రజల నుంచి వినతులు వస్తున్నాయని తెలిపారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, నాయకులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించాలి

సైదాబాద్, జనవరి 18: స్వచ్ఛతా కా అభియాన్ కార్యక్రమంలో భాగంగా గురువారం సైదాబాద్ డివిజన్ పరిధిలోని శ్రీమల్లికార్జునస్వామి ఆలయ ప్రాంగణం, పరిసరాల్లో సైదాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణ, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పరిశుభ్రత కార్యక్రమాన్ని కొనసాగించారు. ఈ సందర్భంగా ఆలయ శుద్ధితోపాటు ఆలయ ప్రాంగణంలో చెత్తాచెదారం వంటి వ్యర్థాలను తొలగించి పరిసరాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా నగర మాజీ డిప్యూటీ మేయర్ సుభాశ్ చందర్‌జీ మాట్లాడుతూ ప్రధానమంత్రి మోదీ ఆదేశాల మేరకు స్వచ్ఛతా కా అభియాన్ కార్యక్రమాన్ని ఆలయాల్లో కొనసాగిస్తున్నామని, పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరూ పాటించినప్పుడే స్వచ్ఛత ఉంటుందన్నారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రవీందర్‌రెడ్డి, శ్రీనివాస్ మల్యాద్రి, గజానంద్, లక్ష్మారెడ్డి, నవీన్ పటాలే, మధు, కార్తీక్, వనజ, సీతామహాలక్ష్మి పాల్గొన్నారు.

స్వచ్ఛతా కా అభియాన్‌ను నిర్వహిస్తున్న కార్పొరేటర్ కొత్తకాపు అరుణ

స్వచ్ఛ తీర్థం ఆధ్యాత్మికలో భాగంగా..

ఆర్కేపురం: దేవాలయాలను శుభ్రపరిచేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని సరూర్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణిఅంజన్ అన్నారు. హిందూ దేవాలయాలను శుభ్రపరచాలని ప్రధాని మోదీ పిలుపు మేరకు స్వచ్ఛ తీర్థం ఆధ్యాత్మికలో భాగంగా గురువారం సరూర్‌నగర్ డివిజన్‌లోని దేవాలయాన్ని ఆమె శుభ్రపరిచారు.

వ్యర్థాలను డంపింగ్ ప్రదేశాల్లోనే వేయాలి

ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ పంకజ

హయత్‌నగర్, జనవరి 18 : జీహెచ్ఎంసీ కమిషనర్ ఆదేశాల మేరకు ఎల్బీనగర్ జోన్‌లోని ప్రైవేట్ ట్రక్కుల వారు భవన నిర్మాణ, కూల్చివేత వ్యర్థాలను జీహెచ్‌ఎంసీ గుర్తించిన ప్రదేశాల్లోనే డంపింగ్ చేయాలని ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ పంకజ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. యూజర్ చార్జీలు చెల్లించకుండా ఉండటానికి ప్రైవేట్ ట్రక్కుల వారు అక్రమంగా నిర్మాణ, కూల్చివేత వ్యర్థాలను వివిధ ప్రదేశాల్లో రోడ్ల పక్కల డంపింగ్ చేస్తున్నారని అన్నారు. దీంతో ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయని పేర్కొన్నారు. జీహెచ్‌ఎంసీ గుర్తించిన ప్రదేశాలైన కాప్రా సర్కిల్‌లోని సాకేత్ డంపింగ్ పాయింట్, ఉప్పల్ సర్కిల్‌లోని దేవేందర్‌నగర్ డంపింగ్ పాయింట్, హయత్‌నగర్‌లోని జీఎస్ఐ రోడ్డులో డంపింగ్ పాయింట్ వద్ద మాత్రమే భవన నిర్మాణ, కూల్చివేత వ్యర్థాలను డంపింగ్ చేయాలని వివరించారు. నిబంధనలు పాటించని వారిపై జీహెచ్‌ఎంసీ డిప్యూటీ కమిషనర్‌లు జరిమానాలు విధిస్తారని హెచ్చరించారు.

పీఆర్టీయూ టీఎస్ డైరీల పంపిణీ

సైదాబాద్, జనవరి 18: పీఆర్టీయూ టీఎస్ రూపొందించిన 2024 డైరీలను, వాల్ క్యాలెండర్లలను గురువారం సైదాబాద్ మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులకు పీఆర్టీయూ టీఎస్ హైదరాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతిరెడ్డి, సైదాబాద్ మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి సాంబశివరావు, అంజనేశ్వర్ అందజేశారు.

ఓటరు నమోదును వినియోగించుకోవాలి

■ ఆర్డీవో సూరజ్ కుమార్

కందుకూరు. జనవరి 18: ఓటరు నమో దు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆర్డీవో సూరజ్ కుమార్ సూచించారు. గురువారం మండల కేంద్రంలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 22వ తేదీ వరకు 18 సంవత్సరాలు నిండిన యువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు. అదే విధంగా తప్పొప్పులను సరిదిద్దుకునే అవకాశం ఉందని, అందుకోసం రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని కోరారు. ఓటరుగా నమోదు చేసుకోవడానికి ఎన్నికల కమిషన్ చివరి తేదీగా ప్రకటించిందని పేర్కొన్నారు. బోగస్ ఓటర్లను తొలగించడానికి కృషి చేస్తున్నట్లు వివరించారు. నియోజకవర్గంలో 541 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, 1500 ఓటర్లు దాటితే అదనంగా పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేస్తామని చెప్పారు. పోలింగ్ కేంద్రాలతో పాటు తహసీల్దార్ కార్యాలయాల్లో ప్రభుత్వ పని దినాలతో పాటు శని, ఆది వారాల్లో అందుబాటులో ఉంటారని వివరించారు. ప్రస్తుతం మహేశ్వరం నియోజకవర్గంలో 5,50,141 మంది ఓటర్లు ఉంటున్నట్లు తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల కు సన్నద్ధం అవుతున్నట్లు వివరించారు. కార్యక్రమంలో తహసీల్దారు గోపా ల్, ఆర్డీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆర్డీవో సూరజ్ కుమార్

కేంద్ర పథకాలను వినియోగించుకోవాలి

కందుకూరు. జనవరి 18 : కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మండల పరిధిలోని కొత్తగూడ సర్పంచ్ సాధ మల్లారెడ్డి కోరారు. గురువారం గ్రామ పంచాయతీ కార్యలయ ఆవరణలో వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ భారత దేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా ప్రపంచం ప్రశంసించాలనే సంకల్పంతో ప్రధాన మంత్రి మోదీ సంక్షేమ ఫలాలు అందరికీ చేరే విధంగా కృషి చేస్తున్నట్లు వివరించారు. అంతకు ముందు కొత్తూరు గ్రామంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అశోక్‌గౌడ్, ఎస్‌బీఐ మేనేజరు మహేశ్, ఈఓ రాజు, పంచాయతీ కార్యదర్శి శివశంకర్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

రేపు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

కందుకూరు. జనవరి 18: మండల పరిషత్ సర్వసభ సమావేశం శనివారం నిర్వహించనున్నట్లు మండల అభివృద్ధి అధికారి వెంకట్ రాములు తెలిపారు. ఉదయం 11 గంటలకు మండల పరిషత్ సమావేశపు హాలులో ఎంపీపీ జ్యోతి అధ్యక్షతన నిర్వహించే సమావేశానికి ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, అధికారులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

బహిరంగ ప్రకటన

తేది: 18-01-2024

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, నా క్లయింటు శ్రీమతి తాళ్లూరి పద్మజ భర్త వేణుగోపాల్ రావు, నివాసం: R.g.క్యాంప్, VTC: మాన్వి, PO: మాన్వి, సబ్ జిల్లా: మాన్వి, జిల్లా: రాయిచూర్, రాష్ట్రం: కర్ణాటక, ఆధార్ నం. 4900 7319 2196, ప్రస్తుతం 41074, SCARBOROUGHLN, NOVI, MI 48375, USAలో నివసిస్తున్న వారు ఆర్.ఆర్. జిల్లా, కందుకూరు మండలం, దాసర్లపల్లి గ్రామంలోని సర్వే నం. 316/Pలో ''లార్వెన్స్ పారడైజ్'' నందు గల L.P.No. 82/06/HRO ప్రకారం DTCP ఆమోదిత లేఔట్ లోని 1864 చదరపు గజాల మొత్తం విస్తీర్ణంలో ఖాళీ ప్లాట్ నం. 24 & 25 ఒక్కోదాని విస్తీర్ణం 932 చదరపు గజాలు (ఇది ''లార్వెన్స్ పారడైజ్'' యొక్క ఏకీకృత లేఔట్‌లోని ప్లాట్ నం. 66 & 67కు సమానమైనది & చెందియున్నది) కలిగిన దానికి సంబంధించి గిఫ్ట్ సెటిల్‌మెంట్ డీడ్ యొక్క రద్దు అమలు చేయు నిమిత్తం 20-12-2023 నాడు మహేశ్వరం SRO కార్యాలయానికి తాత్కాలికంగా రావడం జరిగింది. సదరు ప్లాటు డాక్యుమెంట్ నం. 5239 ఆఫ్ 2007 తేది 09-04-2007 ప్రకారం నమోదిత సేల్‌డీడ్స్ ద్వారా కొనుగోలు చేయబడినది.

20-12-2023న గిఫ్ట్ సెటిల్‌మెంట్ డీడ్ యొక్క నమోదిత రద్దు అమలు చేసిన తరువాత, నేను ఒరిజినల్ డాక్యుమెంట్లు కలిగిన నా డాక్యుమెంట్ల కవరు సరిచూసుకున్నాను. అయితే ఆ క్రమంలో నా ప్లాటుకు సంబంధించిన ఒరిజినల్ సేల్‌డీడ్ డాక్యుమెంటు నం. 5239 ఆఫ్ 2007 గలది నేను పోగొట్టుకున్నాను. నేను ఎంత వెతికినా సేల్ డీడ్ దొరకకపోగా, చేసిన ప్రయత్నాలన్నీ వ్యర్థమైనవి. అట్టి ఒరిజినల్ సేల్‌డీడ్ ఎవరికైనా దొరికిన యెడల దానిని దిగువ తెలిపిన చిరునామాలో అప్పగించగలరు. అట్టి ఒరిజినల్ డాక్యుమెంట్లు తెచ్చి ఇచ్చిన వారికి తగిన పారితోషికం ఇవ్వబడుతుంది.

సం/- కె. శ్యాంసుందర్ రావు,
న్యాయవాది T.S/878/99
ఇంటి నం. 23-182/2, రోడ్ నం.11
మధురానగర్ కాలనీ, శంషాబాద్ గ్రామం & మండలం
ఆర్.ఆర్.జిల్లా-501218. (M) 9848271069

PUBLIC NOTICE

The General Public and all concerned are hereby informed that my client P.Veeraiah Chowdary, S/o. P.Poorna Chandra Rao, R/o. Plot No.233, B.N.Reddy Colony, R.R. District, filed a Suit for Declaration and consequential injunction against (i) 1. M.Masaiah Goud, S/o. Narasimha Goud, R/o. H.No.6-153/A, Arutla Village, Manchal Mandal, R.R. District, (ii) Dilip Kedia @ Dilip Kumar Kedia, S/o. Prabhudayal Kedia, R/o. H.No.19-2-226, Miralam Tank Road, Bahadurpura, Hyderabad, (iii) Mohd Ismail, S/o. Mohd Yousuf, R/o. H.No.11-17-128, Bhagath Singh Nagar, Saroornagar, R.R. District and (iv) Mohammed Sadeq, S/o. Mohammed Shabuddin, R/o. H.No.11-17-39/1, Bhagath Singh Nagar,Saroornagar, R.R. District, in respect of all that piece and parcel of land bearing Plot No.205, in Sy.No.60/P New (old Sy.No.60 Part), admeasuring 300.0 Sq.Yards., or 250.83 Sq. Mtrs., ward No.8, Block No,3, Rest of Area, situated at Karmanghat Village, Saroornagar Mandal, R.R. District, vide O.S.No. 186/2022 on the file of Hon'ble I Addl. Junior Civil Judge, R.R. District, at L.B.Nagar. My client also filed an application in I.A.No.46/2022 praying the said Court to grant ad-interim Injunction restraining the aforesaid persons either by them, or their employees, representatives/agents or any person(s) either claiming through or on behalf of them from alienating the aforesaid properties, pending disposal of the main Suit. The Hon'ble Court initially was pleased to ad-interim Injection from alienating the above said property and after hearing both sides, vide its order dated 30.12.2022 was pleased to allow the said I.A. granting permanent injunction restraining the said persons from alienating the said property.

Thus the general public are hereby cautioned not do deal with anybody in respect of the aforesaid property. Inspite of this, if anybody deals with the said property, they will be doing so at their own risk and peril and my client would not be responsible for the same.

M/s. V.MANOJ KUAMR
G. ABDUL HAFEEZ, Advocates,
Office at # 2-4-36/E, Plot No.12, Road No.9, New Nagole Colony, Hyderabad-35.
Mobile No.99480 98503
86393 36710